రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

జగిత్యాల: మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ స్పెషల్ ఆఫీసర్ ఆర్వీ కర్ణన్, కలెక్టర్ సత్యప్రసాద్

- డిజిటల్ కార్డుల సర్వే పకడ్బందీగా చేపట్టాలి
- హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ స్పెషల్ ఆఫీసర్ ఆర్వీ కర్ణన్

జగిత్యాల/జగిత్యాల రూరల్, అక్టోబర్ 4: రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ స్పెషల్ ఆఫీసర్ ఆర్వీ కర్ణన్ వైద్యులకు సూచించారు. జగిత్యాలలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని శుక్రవారం ఆయన కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ, రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. డంప్ యార్డ్ చెత్తను ఎక్కడికి తరలిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ, అంతర్గాంలోని ఒడ్డెర కాలనీలో డిజిటల్ కార్డుల కోసం సర్వే చేపట్టారు. కుటుంబసభ్యుల వివరాలు సక్రమంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి, ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాస్, డీఎంహెచ్‌వో సమీయొద్దీన్, తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్: కోనరావుపేట నుంచి కలెక్టరేట్ ముట్టడికి తరలివెళ్తున్న రైతులు

కోరుట్లరూరల్: వెంకటాపూర్ నుంచి..

కలెక్టరేట్ ముట్టడికి తరలిన అన్నదాతలు

మెట్‌పల్లి రూరల్/కోరుట్ల రూరల్, అక్టోబర్ 4: రాష్ట్ర ప్రభుత్వం షరతులు లేకుండా రూ. రెండు లక్షల పంట రుణ మాఫీ చేయాలని, రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15 వేలు చెల్లించాలని, వరి సన్న, దొడ్డు రకాలకు క్వింటాల్‌కు రూ. 500 చొప్పున బోనస్ చెల్లించాలన్న డిమాండ్లతో రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జగిత్యాల కలెక్టరేట్ ముట్టడికి మెట్‌పల్లి, కోరుట్ల మండలాల నుంచి అన్నదాతలు తరలివెళ్లారు. ఇక్కడ రైతు నాయకులు మారు మురళీధర్‌రెడ్డి, అనిరెడ్డి మారుతి, మ్యాడెపు సతీశ్, అనిరెడ్డి ఆనంద్‌రెడ్డి, కందరి సురేశ్ రెడ్డి, నారాయణరెడ్డి తదితరులున్నారు.

విద్యార్థినికి అభినందన

కోరుట్ల, అక్టోబర్ 4: పట్టణంలోని అర్బన్ కాలనీకి చెందిన తుమ్మ అక్షిత మెడక్‌లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. కాగా, అక్షితను పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో నిర్వాహకులు శుక్రవారం శాలువాతో సన్మానించారు. వైద్య విద్య అభ్యసించాలనే తన కలను సాకారం చేసుకున్న అక్షితను కళాశాల ప్రిన్సిపాల్ శ్వేత, అధ్యాపకులు శేఖర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ అభినందించారు.

జగిత్యాల టౌన్: బతుకమ్మ ఆడుతున్న నలంద డిగ్రీ కళాశాల విద్యార్థినులు

బతుకమ్మ సంబురాలు

జగిత్యాల టౌన్/రాయికల్/మల్యాల, అక్టోబర్ 4: జగిత్యాలలోని నలంద డిగ్రీ కళాశాల, మల్యాల, రాయికల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో శుక్రవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, విద్యా సంస్థల ఆవరణలో పెట్టి ఆడిపాడారు. నలంద కళాశాలలో కరస్పాండెంట్ నరేశ్, అధ్యాపకులు, మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఇంటర్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, మల్యాల ఎస్‌టీవో తిరుపతి, ప్రిన్సిపాల్ శివ రామకృష్ణ, రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజేశ్, అధ్యాపకులు శ్రీనివాస్, దేవేందర్, రవీందర్, రహీం, శ్రీనివాస్, మనోహర్ రెడ్డి, గంగారెడ్డి, గంగాధర్, రాజమౌళి, రాజేంద్రప్రసాద్, రాజగోపాల్, రజిత, ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

CHANGE OF NAME
I, S. SHANKAR S/o. SARLA ELLAIAH, R/o. H.No. 3-35, Kapulapalli village of Peddapalli mandal & district. TG, have Changed my name as SARLA SHANKAR S/o: SARLA ELLAIAH for all purpose.

DASARA OFFER
★Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516.
NT-333073

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఆలయంలో పూజలు చేస్తున్న కిషన్‌రావు-అరుణ దంపతులు

కనకదుర్గ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

రాయికల్, అక్టోబర్ 4: మండలంలోని మైతాపూర్ గన్నె గుట్టపై ఉన్న శ్రీ కనకదుర్గ ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని గ్రామానికి చెందిన యాటం కిషన్‌రావు-అరుణ దంపతులు తెలిపారు. శుక్రవారం వారు ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా యాటం కిషన్‌రావు-అరుణ దంపతులు మాట్లాడుతూ, ప్రధాన రహదారి నుంచి ఆలయం వరకు సీసీ రోడ్డు, స్వాగత తోరణం నిర్మాణం, విద్యుత్ సదుపాయం కోసం రాజ్యసభ సభ్యుడు దీవకొండ దామోదర్‌రావు సహకారంతో నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి, అమ్మవారి తీర్థప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గన్నె రాజిరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు బూస గంగమల్లయ్య, ఉపాధ్యక్షుడు జగదీశ్వర్, సభ్యులు అమరేందర్, రాజు, తిరుపతి, చిన్న కిష్టయ్య, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదవులకు వన్నె తెచ్చిన నేత జువ్వాడి

మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు, పక్కన ఎంపీలు గడ్డం వంశీ, కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్‌లు లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీలు జీవన్‌రెడ్డి, భానుప్రకాశ్‌రావు, తదితరులు

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- కోరుట్లలో మాజీ మంత్రి రత్నాకర్‌రావు విగ్రహావిష్కరణ

కోరుట్ల, అక్టోబర్ 4: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత పదవులు చేపట్టిన జువ్వాడి రత్నాకర్‌రావు సేవలు ఆదర్శనీయమని, పదవులకు వన్నె తెచ్చిన రాజకీయ వేత్త అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కొనియాడారు. పట్టణ శివారులోని పీవీ నరసింహరావు పశు వైద్య కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు కాంస్య విగ్రహాన్ని శుక్రవారం ఆయన ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీలు జీవన్‌రెడ్డి, భానుప్రకాశ్‌రావు, జగిత్యాల, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్‌కుమార్, గడ్డం వినోద్‌కుమార్, పెద్దపల్లి, భువనగిరి ఎంపీలు గడ్డం వంశీ, చామల కిరణ్‌కుమార్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ముక్కాస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రత్నాకర్‌రావు జయంతి వేడుకలకు మంత్రి హాజరై మాట్లాడారు. తాను రాజకీయాల్లోకి రావడానికి రత్నాకర్‌రావు ప్రోత్సాహం అందించారన్నారు. బుగ్గారం ఎమ్మెల్యేగా కోరుట్ల పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. పశు వైద్య కళాశాల ఏర్పాటు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించారని, పాలిటెక్నిక్ కళాశాల, రిజిస్ట్రార్ ఆఫీస్ తీసుకువచ్చారని తెలిపారు. రత్నాకర్‌రావు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారని, నేటి రాజకీయ నాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంతకుముందు ప్రభుత్వ విప్‌లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాట్లాడారు. రత్నాకర్‌రావు రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రత్నాకర్‌రావు తనయులు జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు, శేఖర్‌రావు, కోరుట్ల, జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్లు అన్నం లావణ్య, అడువాల జ్యోతి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆరపల్లి మోహన్, కరణ్, సుజిత్‌రావు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు

రాయికల్: కుంకుమ పూజ చేస్తున్న మహిళలు

మల్లాపూర్/ధర్మపురి/మెట్‌పల్లి రూరల్/రాయికల్/జగిత్యాల టౌన్/కోరుట్ల/సారంగాపూర్/మేడిపల్లి అక్టోబర్ 4: దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాల్లో భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. కాగా, ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామలింగేశ్వరాలయంలోని శారదాదేవి మండపంలో అమ్మవారికి వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు అమ్మవారు బ్రహ్మచారిణి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం శ్రీయోగ, ఉగ్ర నారసింహస్వామి ఉత్సవమూర్తులను శేష వాహనంపై ఉంచి పురవీధుల గుండా ఊరేగించారు. ఈ వేడుకల్లో దేవస్థానం సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, పండితులు, అర్చకులు పాల్గొన్నారు. ధర్మపురి పట్టణంలోని న్యూటీటీడీ కల్యాణ మండపంలో నవదుర్గా సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో అమ్మవారికి పండితులు కాసర్ల వంశీకృష్ణ, నారంబట్ల ప్రశాంత్, జన్మంచి వంశీ, బాలకృష్ణ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. మెట్‌పల్లి మండలంలో ఏర్పాటు చేసిన దుర్గా దేవీ మండపాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆత్మనగర్‌తో పాటు పలు గ్రామాల్లో మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. రాయికల్ మండలం మైతాపూర్‌లోని గన్నె గుట్టపై కొలువుదీరిన అమ్మవారిని భక్తులు లక్ష్మీదేవి రూపంలో అలంకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజ నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ రాజనాల మధుకుమార్ భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. జగిత్యాలలోని నవదుర్గా పీఠంలో ప్రతిష్ఠించిన అమ్మవారిని బ్రహ్మచారిణి రూపంలో అలంకరించారు. పూజల్లో నవదుర్గా సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని వేంకటేశ్వరస్వామి, భక్తమార్కండేయ కోటి నవదుర్గా, అయ్యప్ప జ్ఞానసరస్వతీ మాత, అష్టలక్ష్మీ, త్రిశక్తి ఆలయాల్లో అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవీ మండపాల్లో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే, మేడిపల్లి, భీమారం మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. మేడిపల్లి మండలం కల్వకోటలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గా దేవీని జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ఆదె లక్ష్మీరాజం, మాజీ ఎంపీటీసీ ఆదె రాజన్న, మాజీ ఉపసర్పంచులు బన్నా రాజేందర్, కట్కం భూమేశ్వర్, యూత్ సభ్యులు తదితరులున్నారు.

గ్రామాల్లో డ్రైడే

జోగినిపల్లిలో నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్న అధికారులు, సిబ్బంది

కోరుట్ల రూరల్, అక్టోబర్ 4: మండలంలో శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మురుగు కాలువలను శుభ్రం చేసి, పిచ్చిమొక్కలను తొలగించారు. చెత్తాచెదారాన్ని డంప్ యార్డుకు తరలించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ మంత్రి జయంతి వేడుకలు

మల్లాపూర్/ధర్మపురి, అక్టోబర్ 4: మల్లాపూర్‌లోని భరతమాత కూడలి వద్ద మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎలాల జలపతిరెడ్డి, పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, నల్ల బాపురెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. ధర్మపురిలో ఏర్పాటు చేసిన రత్నాకర్ రావు విగ్రహానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నర్సన్న సన్నిధిలో ప్రభుత్వ విప్ పూజలు

ధర్మపురి, అక్టోబర్ 4: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శుక్రవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ప్రభుత్వ విప్‌కు దేవస్థానం సిబ్బంది స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వదించారు. అనంతరం శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో దేవీ శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమానికి విప్ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

దుర్గా దేవీ సన్నిధిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పూజలు

ఆలయంలో పూజలు చేస్తున్న విప్ లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

గొల్లపల్లి, అక్టోబర్ 4: శ్రీరాములపల్లిలోని దుర్గా దేవీ ఆలయంలో కొలువుదీరిన అమ్మవారిని శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు భీమ సంతోష్, వైస్ చైర్మన్ రాజిరెడ్డి, నాయకులు రమేశ్ రెడ్డి, రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హిందు ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల, అక్టోబర్ 4: హిందు ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ కోరారు. జిల్లా కేంద్రంలోని హనుమాన్‌వాడ భీరయ్య ఆలయ ఆవరణలో భజన మందిరం నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన భూమి పూజ చేశారు. అంతకు ముందు ఆలయంలో స్వామి వారిని ఎమ్మెల్యే దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్లు గంగమల్లు, తోట మల్లి కార్జున్, కూతురు రాజేశ్, కూతురు పద్మ, పిట్ట ధర్మరాజు, కూసరి అనిల్, లత-జగన్, నవీన్, సంఘం అధ్యక్షుడు పుల్ల మల్లయ్య, కార్యదర్శి పుల్ల మహేశ్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ సస్పెన్షన్

జగిత్యాల కలెక్టరేట్, అక్టోబర్ 4: కోరుట్ల ఎస్ఐగా విధులు నిర్వహించిన సమయంలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ పేరుతో ఎస్ఐ శ్వేత ఓ వ్యక్తిపై దురుసుగా ప్రవర్తించడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని బంధువుల ఆరోపణల నేపథ్యంలో వీఆర్‌కు అటాచ్ చేశారు. కాగా, శుక్రవారం సస్పెండ్ చేస్తూ ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు.

ఆర్డీవోకు వినతి

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 4: దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా గ్రామంలో చేపట్టే లక్ష్మీనృసింహ స్వామి 'శావా'ను హరిజనవాడ గుండా తీసుకెళ్లి స్వామి వారి దర్శనం కల్పించాలని వెల్లుల్ల గ్రామానికి చెందిన దళిత సంఘాల నాయకులు కోరారు. ఈమేరకు శుక్రవారం మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇచ్చారు.

విద్యార్థినికి అభినందన

కోరుట్ల, అక్టోబర్ 4: పట్టణంలోని మాస్ట్రో జూనియర్ కళాశాల విద్యార్థిని బోడ నందిని తైక్వాండో పోటీల్లో ప్రతిభ చూపి గోల్డ్ మెడల్ సాధించినట్లు కరస్పాండెంట్ ఆకుల రాజేశ్ తెలిపారు. నందినిని కళాశాల అధ్యాపకులు అభినందించారు.

ఇరువర్గాలపై కేసు

సారంగాపూర్, అక్టోబర్ 4: మండలంలోని అర్పల్లి గ్రామానికి చెందిన ఎద్దండి సంతోష్‌తో పాటు తండ్రి మోహన్ రెడ్డి, అత్త సరళకు అదే గ్రామానికి చెందిన ముత్యాల తిరుపతి రెడ్డి-కళావతితో భూవివాదం ఉన్నది. ఈ క్రమంలో శుక్రవారం వ్యవసాయ భూమిలో ఇరువర్గాల వారు ఒకరికొకరు కొట్టుకొగా ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దత్తాద్రి పేర్కొన్నారు.

పాత కక్షలతో ఒకరిపై దాడి

కోరుట్ల, అక్టోబర్ 4: పట్టణంలోని ఖిలా గడ్డ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తిపై పాత కక్షలతో ప్రత్యర్థులు గొడ్డలితో దాడి చేశారు. గురువారం రాత్రి జరిగిన ఈ దాడిలో ఫహీం అనే వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని దవాఖానకు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ఆర్థిక సాయం

పెగడపల్లి, అక్టోబర్ 4: నంచర్ల గ్రామానికి చెందిన కొత్తపల్లి గంగవ్వ అనారోగ్యంతో బాధపడుతుండగా, అదే గ్రామానికి చెందిన శ్రీరామ చారిటబుల్ ట్రస్టు సభ్యులు శుక్రవారం రూ.28,200 అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పెంట శ్రీనివాస్, సభ్యులు చేపూరి మల్లేశ్‌గౌడ్, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు లచ్చయ్య, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్ కార్యాలయానికి కంప్యూటర్ అందజేత

మేడిపల్లి, అక్టోబర్ 4: భీమారం తహసీల్ కార్యాలయానికి శుక్రవారం జీర్ణ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కంప్యూటర్ అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికిరణ్, జీర్ణ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు అంగడి ఆనంద్‌కుమార్, మాజీ సర్పంచ్ బొంగోని రాజాగౌడ్, మాజీ ఎంపీటీసీ ఇట్టెడి రాజిరెడ్డి, నాయకులు చెక్కపెల్లి రఘు, బాలుసాని మారుతిగౌడ్, బంగారు దీపక్, సుల్తాన్, రాజిరెడ్డి, ఆర్ఐ రాజారం తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యవసాయాధికారిగా రామచంద్రం

జగిత్యాల టౌన్, అక్టోబర్ 4: జిల్లా వ్యవసాయాధికారిగా శుక్రవారం రామచంద్రం బాధ్యతలు స్వీకరించారు. ధర్మపురి ఏడీఏ రామచంద్రం ఉద్యోగోన్నతిపై జగిత్యాలకు రాగా, ఇక్కడ పని చేసిన వాణి హైదరాబాద్‌లోని అగ్రికల్చర్ కమిషనరేట్‌కు బదిలీపై వెళ్లారు.

వివరాలు పక్కాగా నమోదు చేయాలి

జగిత్యాల రూరల్, అక్టోబర్ 4: డిజిటల్ ఫ్యామిలీ హెల్త్‌కార్డు కోసం కుటుంబసభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేయాలని అదనపు కలెక్టర్ రాంబాబు సూచించారు. అంతర్గాంలోని ఒడ్డెరకాలనీలో అధికారులు డిజిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డుల సర్వే చేపట్టగా, శుక్రవారం ఆయన పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, డిజిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డు కోసం కుటుంబసభ్యుల వివరాలు పక్కగా నమోదు చేయాలన్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఎంపీవో రావిబాబు, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మంచినీటి సహాయకుల శిక్షణ

సారంగాపూర్/రాయికల్, అక్టోబర్ 4: సారంగాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల, రాయికల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పట్టణ, మండలంలోని మంచినీటి సహాయకులకు నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ శుక్రవారం ముగిసింది. మంచినీటి సహాయకులకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు శేఖర్ రెడ్డి, జలందర్, రమేశ్, ఎంపీడీవోలు చౌడారపు గంగాధర్, బింగి చిరంజీవి, ఎంపీవోలు శశికుమార్, రామకృష్ణ రాజు, మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

వరదకాలువలో గల్లంతయిన వ్యక్తి మృతదేహం లభ్యం

కథలాపూర్/మేడిపల్లి, అక్టోబర్ 4: కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన నేతుల మల్లేశం (38) మృతదేహం శుక్రవారం లభ్యమైనట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. నేతుల మల్లేశం ఈనెల ఒకటిన రాత్రి కథలాపూర్ మండలం దుంపేట శివారులోని వరద కాలువలో గల్లంతు అయిన విషయం తెలిసిందే. పోలీసులు వరదకాలువ వెంబడి రెండు రోజులుగా గాలింపు చేపట్టారు. మేడిపల్లి మండలం విలయతాబాద్ గ్రామశివారులోని వరదకాలువలో మల్లేశం మృతదేహం శుక్రవారం ఉదయం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి కోరుట్ల సీఐ సురేశ్ బాబు, కథలాపూర్, మేడిపల్లి ఎస్ఐలు నవీన్‌కుమార్, శ్యాంరాజ్ వెళ్లి వివరాలు సేకరించారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో ఆరా తీసున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ పేర్కొన్నారు.

మహిళల అభ్యున్నతికి సర్కారు కృషి

కొండగట్టులో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన అనంతరం మహిళా సంఘాల సభ్యులతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, అక్టోబర్ 4: మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ముత్యంపేట అనుబంధ గ్రామమైన కొండగట్టు దిగువన మహిళా శక్తి పథకంలో భాగంగా జై హనుమాన్ గ్రామ సంఘానికి చెందిన రూప, కొడిమ్యాలలో వెలుగు గ్రామైక్య సంఘానికి చెందిన మిరుదొడ్డి వైష్ణవి ఏర్పాటు చేసుకున్న హోటల్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు బ్యాంక్ లింకేజీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదనపు డీఆర్డీవో చరన్‌దాస్, స్త్రీనిధి ఆర్ఎం భూకైలాస్, ఏపీఎం చిన్న రాజయ్య, సీసీలు గంగారాజం, మల్లేశం, ప్రభాకర్, కృష్ణమోహన్ ఉన్నారు.

యువత భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి

మల్యాల, అక్టోబర్ 4: యువత వ్యసనాలకు దూరంగా ఉండి, భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. యువత పెడదారి పట్టకుండా జిల్లా పోలీసుల ఆదేశాల మేరకు మల్యాల సర్కిల్ పోలీసులు ఎంఎస్ క్రికెట్ టోర్నీని ప్రాంచైజీ తరహాలో క్రీడాకారులను పలువురు కొనుగోలు చేసి పోటీలను నిర్వహించడం వినూత్న కార్యక్రమం అని పేర్కొన్నారు. అనంతరం ఆరు జట్ల ప్రాంచైజీలను పరిచయం చేసు